ప్రైవేట్ వీడియోలతో బెదిరింపులు

డబ్బులు గుంజిన వ్యక్తితో పాటు కుటుంబ సభ్యులపై కేసు

బంజారాహిల్స్, ఫిబ్రవరి 8:ప్రేమ పేరుతో నమ్మించి శారీరకంగా లోబర్చుకోవడంతోపాటు ఆమెకు సంబంధించిన ప్రైవేటు వీడియోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానంటూ కుటుంబసభ్యులతో కలిసి బెదిరిస్తూ బంగారం లాక్కున్న ఘటన జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళితే.. జూబ్లీహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న ఓ వివాహిత(36) భర్తతో గొడవపడి ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటుంది. కువైట్లో నివాసం ఉంటూ ఫేస్‌బుక్‌లో పరిచయమైన కుడుపూడి ప్రసాదరావు కొన్నాళ్లపాటు చాటింగ్‌తో వివాహితకు దగ్గరయ్యాడు.2020 నుంచి ఇండియా వచ్చినప్పుడల్లా ఆమెను కలుస్తూ ప్రేమిస్తున్నానని నమ్మించాడు. వచ్చినప్పుడల్లా ఖరీదైన బహుమతులు తీసుకువచ్చి ఆమెను లోబర్చుకున్నాడు. వారిద్దరు సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలను తీసుకున్నాడు. కువైట్‌లో ఉన్నప్పుడు వీడియో కాల్ ద్వారా కూడా కొన్ని ప్రైవేటు వీడియోలను తీసుకుని పెట్టుకున్నాడు. ఇదిలా ఉండగా..ఇటీవల అతడి ప్రవర్తనలో మార్పురావడంతో తన వద్దకు రావద్దని ఆమె తేల్చిచెప్పింది. దాంతో తాను ఇచ్చిన బహుమతులు, పెట్టిన ఖర్చు తిరిగి ఇవ్వాలంటూ అతడు వేధించడం మొదలుపెట్టాడు. ఇవ్వకపోతే నీ ప్రైవేట్ వీడియోలను సోషల్ మీడియాలో పెడుతా అంటూ బెదిరించాడు. ఇటీవల ప్రైవేటు ఫొటోలు ఫేస్‌బుక్‌లో షేర్ చేశాడు. అంతటితో ఆగకుండా భార్య భవాని,తండ్రి రామకృష్ణ, మరికొంత మందిని ఆ వివాహిత ఇంటిపైకి పంపాడు. ప్రసాద్‌రావు వద్ద నుంచి రూ.4,28,800 అప్పు తీసుకున్నట్లు పత్రాలపై సంతకం చేయించుకొని 28 గ్రాముల బంగారాన్ని లాక్కున్నారు. దీంతో బాధితురాలు శనివారం జూబ్లీహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. నిందితులు ప్రసాదరావు, భవాని, రామకృష్ణ తదితరులపై బీఎన్ఎస్ సెక్షన్ 77,78(1), 308(2) తో పాటు ఐటీ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

నేటి జీవనశైలితో క్యాన్సర్ ఎవరికైనా రావచ్చు

వాక్ ను ప్రారంభించిన నగర సీపీ సీవీ.ఆనంద్

బంజారాహిల్స్‌లోని బసవతారకం ఆధ్వర్యంలో అవగాహన వాక్ ప్రారంభిస్తున్న నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్

బంజారాహిల్స్ ఫిబ్రవరి 8: రోజురోజుకు మారుతున్న జీవనశైలి, రకరకాల కాలుష్యాలు తదితర కారణాలతో క్యాన్సర్ మహమ్మారి ఎవరికైనా సోకే అవకాశం ఉంటుందని, ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ క్యాన్సర్ నుంచి తప్పించుకోవాలని నగర పోలీస్ కమిషనర్ సీవీ.ఆనంద్ అన్నారు. బంజారాహిల్స్‌లోని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమంలో భాగంగా శనివారం క్యాన్సర్ అవేర్నెస్ వాక్ ఏర్పాటు చేశారు. ఈ వాక్ ను జెండా ఊపి ప్రారంభించిన నగర సీపీసీవి ఆనంద్ మాట్లాడుతూ.. 25 ఏండ్ల కిందట తాను డీసీపీగా పనిచేస్తున్న సమయంలో బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రి ప్రారంభమైందని, నాటి నుంచి నేటి వరకు లక్షలాది మంది రోగులకు క్యాన్సర్ చికిత్స అందిస్తున్నారన్నారు. గతంలో క్యాన్సర్ అంటే మరణం అనుకునేవారని, పెరుగుతున్న పరిశోధనలు, టెక్నాలజీ కారణంగా ప్రస్తుతం క్యాన్సర్ వ్యాధికి అత్యాధునిక చికిత్సలు అందుబాటులోకి వచ్చాయన్నారు. శాస్త్రవేత్తలు, వైద్యుల కృషితో అనేకమంది క్యాన్సర్ నుంచి బయటపడి క్యాన్సర్ విజేతలుగా ఇతర రోగులలో స్ఫూర్తి నింపుతున్నారన్నారు. ఆహార అలవాట్లు, వివిధ రకాలైన కాలుష్య కారణాల వల్ల ప్రతి ఒక్కరిపై క్యాన్సర్ ముప్పు పొంచి ఉందని, నిరంతరం అప్రమత్తంగా ఉండటమే ముఖ్యమన్నారు. క్యాన్సర్ సోకిన వారికి సరైన సమయంలో గుర్తించి చికిత్స అందించాల్సిన బాధ్యత కుటుంబ సభ్యులదే అన్నారు. క్రమం తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సీఈవో డాక్టర్ కే కృష్ణయ్య, మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఫణి కోటేశ్వరరావు, డాక్టర్ కల్పనా రఘునాథ్ తోపాటు వైద్యులు, ఆసుపత్రి సిబ్బంది, నర్సింగ్ కళాశాల విద్యార్థులు, కార్పొరేట్ సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

చికిత్స కోసం రూ.13 లక్షలిస్తే.. శవాన్ని అప్పగించారు

■ సిద్ధార్థ న్యూరో దవాఖాన ముందు రోగి కుటుంబ సభ్యుల ధర్నా ■ చివరికి రాజీకొచ్చిన యాజమాన్యం

మాదాపూర్, ఫిబ్రవరి 8(నమస్తే తెలంగాణ): చికిత్స కోసమని వస్తే రూ.13 లక్షలు కట్టించుకొని చివరికి శవాన్ని అప్పగించారని రోగి బంధువులు ఓ ప్రైవేటు దవాఖాన ఎదుట ఆందోళనకు దిగారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం జరిగిన ఈ ఘటనకు సంబంధించి బాధితులు చెప్పిన కథనం ప్రకారం.. కడప జిల్లా రాజంపేటకు చెందిన సుహాసిని (26) డిగ్రీ పూర్తి చేసుకొని ఇంటి వద్దనే ఉంటుంది. జనవరి 10వ తేదీన కడప జిల్లాలోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స కొరకు వెళ్లగా అక్కడి వైద్యులు మెరుగైన చికిత్స కొరకు హైదరాబాద్ లేదా చెన్నైలోని దవాఖానకు వెళ్లమని చెప్పారు. దీంతో రోగి కుటుంబ సభ్యులు జనవరి 12న మదీనాగూడలోని సిద్ధార్థ న్యూరో హాస్పిటల్‌కి సుహాసినిని తీసుకువచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు దవాఖాన నిర్వాహకులు చికిత్స కోసం రూ.13లక్షలు బిల్లు కట్టించుకున్నారు. రోగి పరిస్థితి మరింత విషమించడంతో ఆమెను నిమ్స్ దవాఖానకు తీసుకెళ్లాలని శుక్రవారం అర్ధరాత్రి దవాఖాన సిబ్బంది సూచించారు. కాగా, నిమ్స్ వైద్యులు రోగిని పరిశీలించి ఆమె చనిపోయినట్లు నిర్ధారించారు. దీంతో రోగి బంధువులు సిద్ధార్థ దవాఖాన వద్దకు చేరుకొని పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. కాగా, చివరికి రోగి కుటుంబసభ్యులకు, దవాఖాన యాజమాన్యం మధ్య రాజీ కుదిరినట్టు తెలిసింది.

మా ప్రయత్నం చేశాం..

రోగికి మెరుగైన చికిత్స అందించి బతికించే ప్రయత్నం చేశాం. ఆమె పరిస్థితి విషమంగా మారడంతో నిమ్స్ దవాఖానకు తీసుకు వెళ్లమని రోగి కుటుంబ సభ్యులకు చెప్పాం. కాగా మృతురాలి కుటుంబసభ్యులు అంబులెన్స్‌లో ఆమెను తీసుకు వెళ్తుండగా.. మార్గమధ్యలో ఆమె చనిపోయినట్లు తెలిసింది. మా నుంచి ఎటువంటి తప్పు జరగలేదు.

– సిద్ధార్థ రెడ్డి, సిద్ధార్థ న్యూరో హాస్పిటల్ వ్యవస్థాపకుడు, ఎండీ

దొరికిన తాతను చంపిన మనవడు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 8: తాతను కిరాతకంగా చంపి తప్పించుకొని తిరుగుతున్న మనవడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పంజాగుట్ట పోలీసులు తెలిపిన ప్రకారం... సోమాజిగూడ డివిజన్‌లోని బీఎస్‌మక్తాలో నివాసం ఉండే వీసీ జనార్దన్ రావు(86)ను ఈ నెల 6వ తేదీన మనవడు కిలారు కీర్తీ తేజ (29) విచక్షణారహితంగా కత్తితో పొడవడంతో పాటు అడ్డు వచ్చిన తల్లిపై కూడా దాడి చేశాడు. ఈ ఘటనలో జనార్దన్ రావు అక్కడి కక్కడే మృతి చెందగా, తల్లిని కుటుంబ సభ్యులు ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించారు. గత 48 గంటల నుంచి పరారీలో ఉన్న నిందితుడిని శనివారం పంజాగుట్ట పోలీసులు అరెస్ట్ చేశారు. విచారణలో నిందితుడి తల్లిదండ్రులు వేర్వేరు ఉండటంతో ఒంటరి తనంతో కుంగిపోయానని, ఈ విషయంతో పాటు ఆస్తి విషయంలో తరచూ గొడవలు జరుగుతుండేవని పోలీసులకు వివరించాడు. ఈ నేపథ్యంలో నిందితుడు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్ తరలించినట్లు పేర్కొన్నారు.

ఆస్తి కోసం కొడుకు వేధిస్తున్నాడు..

వివరాలు వెల్లడిస్తున్న బలరాం దంపతులు

ఖైరతాబాద్, ఫిబ్రవరి 8 : ఆస్తి కోసం కొడుకు, కోడలు వేధింపులకు పాల్పడుతున్నారని ఓ వృద్ధ దంపతులు వాపోయారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హయత్‌నగర్‌కు చెందిన బలరాం, మంగమ్మ దంపతులు తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమకు ఇద్దరు కొడుకులు, ఇద్దరు కుమార్తెలు సంతానమని, వారందరికీ పెండ్లిలు చేసి ఆస్తులు సమానంగా పంచామన్నారు. తమ పేరిట హయాత్‌నగర్‌లో 300 గజాల స్థలంలో భవనం ఉందని, దానిపై కన్నేసిన తమ పెద్దకొడుకు, కోడలు తరచూ వేధింపులకు పాల్పడుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. వారి బాధలు తాళలేక సొంత ఇంటిని వదిలి కిరాయి ఇంట్లో తలదాచుకున్నామన్నారు. వారితో తమకు ప్రాణ హానీ ఉందని, ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదన్నారు. ప్రభుత్వం స్పందించి తమకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

బిల్డర్ల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8(నమస్తే తెలంగాణ): ఎల్బీనగర్ సెల్లార్ కూలిన ప్రమాదానికి బిల్డర్ల నిర్లక్ష్యమే కారణమని జీహెచ్ఎంసీ స్పష్టం చేసింది. సెల్లార్ తవ్వకాల నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ముందస్తు నోటీసులను బల్దియా అధికారులు జారీ చేసినట్లుగా తెలిపారు. కానీ బిల్డర్ నిర్లక్ష్యంతో సెల్లార్ కూలి ముగ్గురు మరణించగా, ఒకరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. అదేవిధంగా బాధ్యులపై చట్టపరమైన తీసుకోవాలని, బిల్డర్‌పై కేసు నమోదు చేయాలని ఎల్బీనగర్ పోలీసులకు సూచించారు. భవన నిర్మాణ నిబంధనలను అతిక్రమించడంతో ప్రాణ నష్టం జరిగిందని, షోకాజ్ నోటీసు జారీ చేయగా, బిల్డింగ్ అనుమతిని రద్దు చేస్తున్నట్లు జీహెచ్ఎంసీ అధికారులు పేర్కొన్నారు.

గంజాయిని పట్టుకున్న ఎస్‌టీఎఫ్‌డీ పోలీసులు

14 కిలోల గంజాయి పట్టివేత

మహిళ తోపాటు ఇద్దరు అరెస్టు
రూ.8.50 లక్షలు విలువైన గంజాయి, కారు స్వాధీనం

హయత్‌నగర్, ఫిబ్రవరి8:ఛత్తీస్‌గఢ్ నుంచి హైదరాబాద్‌కు కారులో తరలిస్తున్న 14 కిలోల గంజాయిని ఎస్‌టీఎఫ్‌డీ పోలీసులు పట్టుకున్నారు. మహిళతోపాటు ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. వారి వద్ద రూ.8.50 లక్షలు విలువైన గంజాయి, కారును స్వాధీనం చేసుకున్నారు. హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులు శనివారం కేసు వివరాలను వెల్లడించారు. ఛత్తీస్‌గఢ్, జగ్దల్ దేవ్‌పూర్‌కు చెందిన లేడీ డాన్ సునీతాదాస్, కారు డ్రైవర్ ఇస్తియాఖు రేషి, కంకన్ సనతో కలిసి కారులో సీటు వెనుక భాగంలో ప్రత్యేకంగా అలమరలు ఏర్పాటు చేసి గంజాయిని దాచారు. కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణిస్తున్నట్లుగా నమ్మిస్తూ ఛత్తీస్‌గఢ్ నుంచి హైదరాబాద్, ధూల్‌పేటలోని ఓ వ్యాపారికి గంజాయిని అందజేసేందుకు వెళ్తున్నారు. పక్కా సమాచారం మేరకు హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్టీఎఫ్‌డీ సీఐ నాగరాజు, సిబ్బందితో వెళ్లి తనిఖీలు చేయగా.. ఎవరికీ అనుమానం రాకుండా కారు వెనుక సీటు కింద భాగంలో తరలిస్తున్న గంజాయిని గుర్తించారు. సునీతాదాస్‌తోపాటు ఇస్తియాఖురేషి, కంకన్ సనతోపాటు రూ.3.50 లక్షలు విలువైన కారు, రూ.5 లక్షలు విలువైన గంజాయిని హయత్‌నగర్ ఎక్సైజ్ పోలీసులకు అప్పగించారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు.

సిటీబ్యూరో :అమీర్‌పేట్ ఎస్ఆర్‌నగర్‌లో ఎస్‌టీఎఫ్ బృందం శనివారం దాడులు నిర్వహించింది. 1.132 కేజీల గంజాయి, ఒక సెల్‌ఫోన్, స్కూటీని స్వాధీనం చేసుకున్నది. ఒకరిని పట్టుకోగా, మరో వ్యక్తి పరారీలో ఉన్నట్లు సీఐ భిక్షారెడ్డి తెలిపారు.

268 మంది మందుబాబులపై కేసు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 8(నమస్తే తెలంగాణ): మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ ఇతరుల ప్రాణాలు తోడేస్తున్న మందుబాబులపై సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కొరడా ఝుళిపిస్తున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన స్పెషల్‌డ్రైవ్‌లో శుక్రవారం ఒక్క రోజే మద్యం మత్తులో వాహనాలు నడుపుతున్న 268 మందిని పట్టుకున్నారు. పట్టుబడిన వారిలో 223 మంది ద్విచక్ర వాహన దారులే ఉండటం గమనార్హం. కాగా, 10 మంది మూడు చక్రాల వాహనదారులు, 33 మంది నాలుగు చక్రాల వాహనదారులతో పాటు ఇద్దరు ట్రక్కు డ్రైవర్లు ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. అయితే వారికి పరీక్షలు నిర్వహించగా .. 35మందికి బ్లడ్ ఆల్కాహాల్ కాన్సెంట్రేషన్(బీఏసీ) రేజింగ్ 200ఎంజి/100ఎంఎల్ నుంచి 550ఎంజి/100ఎంఎల్‌గా నిర్ధారణ జరిగినట్లు పోలీసులు తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

కీసర, ఫిబ్రవరి 8: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. పోలీసుల కథనం ప్రకారం.. యాదాద్రి భువనగిరి జిల్లా జలల్పూర్ గ్రామానికి చెందిన జైని రవి(45) తన ద్విచక్ర వాహనం(యాక్టీవా)పైన కిరాణా సరుకుల కోసం జలల్పూర్ నుంచి కీసర మీదుగా కుషాయిగూడకు వెళుతున్నాడు. చీర్యాల మెయిన్ రోడ్డులోని బ్రేక్ టైం రెస్టారెంట్ సమీపంలో అతివేగంగా ఎంఫిల్డ్ మోటర్ బైక్ మీద వస్తున్న వ్యక్తి ఢీకొట్టాడు. దీంతో అతడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. ఆ మార్గం గుండా వెళుతున్న వారు గమనించి వెంటనే అతడిని చికిత్స నిమిత్తం నాగారంలోని విజయ హాస్పిటల్ కు తరలించారు. అనంతరం అక్కడి నుంచి నగరం లో tx హాస్పిటల్ కు తరలించి చికిత్స జరిపిస్తున్నారు. ఆయన చికిత్స పొందుతూ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచినట్లు వైద్యులు నిర్ధారించారు. మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం గాంధీ దవాఖానకు తరలించారు. ఈ కేసు ను కీసర పోలీసులు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

మహాశివరాత్రికి కీసరలో కట్టుదిట్టమైన భద్రత

సిటీబ్యూరో: మహాశివరాత్రి సందర్భంగా కీసరగుట్టలో జరగనున్న బ్రహ్మోత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరిగేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేస్తున్నామని రాచకొండ సీపీ సుధీర్ బాబు అన్నారు. శనివారం నేరేడుమెట్‌లోని కమిషనర్ కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. సీపీ మాట్లాడుతూ.. కీసర బ్రహ్మోత్సవాలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశం ఉన్నందున సాధారణ ప్రజలు, వీఐపీలు, ప్రజాప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, వృద్ధులు, చంటిపిల్లల తల్లుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచించారు. సమావేశంలో దేవాదాయశాఖ, విద్యుత్ శాఖ, వైద్యం, రోడ్లు, భవనాల శాఖ, మున్సిపల్ తదితర ప్రభుత్వ విభాగాల అధికారులతో పాటు మల్కాజిగిరి డీసీపీ పివి.పద్మజ, క్రైమ్ డీసీపీ అరవింద్ బాబు, ఎస్‌బీ డీసీపీ నరసింహారెడ్డి, అడ్మిన్ డీసీపీ ఇందిర, ఎస్‌ఓటీ డీసీపీ రమణారెడ్డి, ట్రాఫిక్ డీసీపీ మల్లారెడ్డి, డీసీపీ శ్యామ్, సైబర్‌క్రైమ్స్ డీసీపీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నకిలీ బీమా పత్రాల తయారీ కేటుగాళ్లు అరెస్టు

కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 8: నకిలీ బీమా పత్రాలను సృష్టించి ఆయా బీమా కంపెనీలను, రవాణా శాఖ అధికారులు, ఇతర ప్రభుత్వ సంస్థలను తప్పుదోవ పట్టిస్తున్న ఓ ముఠా ను పేట్ బషీరాబాద్ పోలీసులు రిమాండ్ కు తరలించిన సంఘటన శనివారం వెలుగులోకి వచ్చింది. తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని అత్యాశతో నకిలీ పత్రాల తయారీ చేస్తున్న కేటుగాళ్లు పోలీసులకు చిక్కి కటకటాల పాలయ్యారు. వివరాలిలా ఉన్నాయి.. దూలపల్లి ప్రాంతానికి చెందిన ప్రవీణ్ (37), రామంతాపూర్ ప్రాంతానికి చెందిన కాముని బాల మహేందర్ (28), బాలానగర్ ఫిరోజ్‌గూడ కు చెందిన మొలక బాలాజీ(29), లోతుకుంట అల్వాల్ ప్రాంతానికి చెందిన రుహుల్ బేగ్(27) గత కొంతకాలంగా ముఠాగా ఏర్పడి తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆలోచనలతో ప్రభుత్వ, ప్రైవేటు యంత్రాంగాలను తప్పుదోవ పట్టించేందుకు తప్పుడు పత్రాలను సృష్టించి తప్పించుకుని తిరుగుతున్నారు. గురువుల ప్రవీణ్ అనే నిందితుడు మేడ్చల్ రవాణా శాఖ కార్యాలయంలో ఆర్టీవో బ్రోకర్ గా పనిచేస్తున్నాడు.కార్యాలయానికి వచ్చే వాహనాదారుల వద్ద తక్కువ రూపాయలకే వాహన ఇన్సూరెన్స్ పత్రాలను ఇస్తానని నమ్మబలికి వారిని బుట్టలో వేసుకుంటాడు. మొలక బాలాజీ అనే నిందితుడు గతంలో ఓ ప్రైవేట్ సంస్థలు కన్సల్టెన్సీగా పనిచేస్తూ కంప్యూటర్ పై అవగాహన ఉంది. దీనికి తోడు మరో ఇద్దరు నిందితులు అందరూ ఒక్కటిగా మారి ఆయా వాహనాల బీమా పత్రాలను పొందాలంటే సుమారు 15 వేలకు పైగానే ఉంటుంది. కానీ వీళ్లు రూ.2500 మాత్రమే పత్రాలను అందిస్తామని, వీటిని ఆయా వాహనాలను తనిఖీ చేసే సమయంలో అధికారులకు చూపిస్తే సరిపోతుందంటూ చట్టబద్ధమైనవి అంటూ నమ్మించి బాధితులను మోసం చేస్తూ వస్తున్నారు. వీరు చేసే మోసంతో ఓ బాధితుడు ఈనెల 7న పోలీసులను ఆశ్రయించడంతో పోలీసులు నిందితులను పట్టుకొని అదుపులోకి తీసుకొని విచారించారు. ఈ విచారణలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ అలియాంజ్, రహేజా ఇన్సూరెన్స్, క్రోమా, రిలయన్స్, బిగ్ బాస్కెట్ లాంటి పేరున కంపెనీల బ్రాండ్ ను నకిలీ పత్రాలుగా తారుమారు చేసి బాధితులకు అప్పగిస్తూ వస్తున్నారు. కాగా నకిలీ ఇన్సూరెన్స్ పత్రాలు కాకుండా హెచ్-4 ఈఏడి– లాంటి ఆధారిత నకిలీ వీసాలు తయారు చేస్తున్నట్లు బయటపడింది. వీరి వద్ద 16 మందికి సంబంధించిన అభ్యర్థుల డ్రైవింగ్ లైసెన్స్ తో పాటు 45 ఆయా నకిలీ పత్రాలు, 178 నకిలీ బజాజ్ అలియాంజ్, ఆరు రహేజా బీమా, 1 సీఎం ఫైనాన్స్ నకిలీ బీమా సర్టిఫికెట్లు, నలుగురు నిందితులను రిమాండ్‌కు తరలించారు. కాగా పరారీలో మరో ముగ్గురు వ్యక్తులు సాయిరాం, ధనుష్, సౌమ్యలు ఉన్నట్లు సమాచారం.

బస్సు డ్రైవర్‌తో పాటు ఉపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలి

- ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల ఎదుట తల్లిదండ్రుల ఆందోళన
- మంచాల పోలీసులపై నమ్మకంలేదు
- ఆర్‌జీఐఏ పోలీసులకు మరోసారి ఫిర్యాదు

ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల ఎదుట ఆందోళన చేస్తున్న తల్లిదండ్రులు, నాయకులు, విద్యార్థులు

శంషాబాద్ రూరల్, ఫిబ్రవరి 8: అభం శుభం తెలియని చిన్నారిపై అసభ్యంగా ప్రవర్తించిన బస్సు డ్రైవర్ జోసప్‌రెడ్డి తో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్‌పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం శంషాబాద్ పట్టణంలోని ఇన్ఫాంట్ జీసస్ పాఠశాల ఎదుట తల్లిదండ్రులతో పాటు శంషాబాద్ పట్టణంలోని వివిధ పార్టీల నాయకులు, విద్యార్థి సంఘాలు నాయకులు ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మొదటి తరగతి చదువుతున్న విద్యార్థిని పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన బస్సు డ్రైవర్ జోసప్‌రెడ్డితో పాటు పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్, బస్సు డ్రైవర్ భార్యను విధుల నుంచి తొలగించి చిన్నారి కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మంచాల పోలీసులు సరైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయలేదని, వారిపై తమకు నమ్మకంలేదని ఆరోపించారు. విషయం తెలుసుకున్న శంషాబాద్ ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ సీఐ బాలరాజు ఆధ్వర్యంలో పలువురు పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న వారిని సముదాయించారు. చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మొదటి తరగతి చదువుతున్న చిన్నారిపై ఇలాంటి చర్య జరిగితే మిగితా పిల్లల పరిస్థితి ఏమిటని నిలదీశారు. మరోసారి ఇలాంటి ఘటనలు చోటు చేసుకోకుండా హామీ ఇవ్వాలని కోరారు. అనంతనం పాఠశాల నుంచి ఆర్‌జీఐఏ పోలీస్‌స్టేషన్ వరకు ర్యాలీగా వచ్చి సీఐ బాలరాజుకు మరోసారి ఫిర్యాదు చేశారు. ఆందోళన నిర్వహించిన వారిలో శంషాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ బండిగోపాల్, నాయకులు కొన్నుమొల్ల శ్రీనివాస్, పలువురు తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం..: బాలరాజు, ఆర్‌జీఐఏ సీఐ

నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటాం. మంచాల పోలీస్‌స్టేషన్ పరిధిలో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు. శంషాబాద్ పట్టణంలో జరిగిన ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేస్తాం. శంషాబాద్‌లోని ప్రైవేటు పాఠశాలలో యాజమాన్యం ప్రతి రోజు బస్సు డ్రైవర్లపై డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేయడంతో పాటు ఏదైనా ఘటన జరిగితే ఆయా పాఠశాలల యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★ వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. ఆఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలకైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

ASTROLOGY

★ శ్రీ శివ పంచాక్షరి పీఠం: శ్రీ రామశర్మ 40 సం॥ అనుభవం, విద్యా, వ్యాపారం, వివాహం, ఉద్యోగం, ఆరోగ్యం, ప్రేమవివాహం, రాజకీయం, రియల్ ఎస్టేట్ మొ॥ సమస్యలకు 100% పరిష్కారం. 7702139917. NT-327474

PEST CONTROL

★ ARG పెస్ట్ కంట్రోల్, సర్వీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-329208

OLD AGE HOME

★ సుశీల్ ఫౌండేషన్ ఓల్డేజ్ హోం: ఇంటి వాతావరణం, శాకాహార భోజనం, వ్యక్తిగత శ్రద్ధ, డాక్టర్, నర్స్, ఆయా, అటెండర్ సౌకర్యం. మియాపూర్, Hyd. 9030008981. NT-339216

★ వృద్ధులు, NRI's విలాసవంతమైన గదులు, లిఫ్ట్, మేడిపల్లి. దీర్ఘకాలిక మంచాన ఉన్న వారికి 24/7 మెడికల్ సర్వీసెస్, ఉప్పల్ & ECIL - కీసర రోడ్, చీర్యాల్ 'X' రోడ్, భోజన వసతితో. సంప్ర: 7981467036, 9391039990, 9949520296. NT-329032

TOURS & TRAVELS

★ మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

★ మహా కుంభమేళా A/c స్లీపర్ బస్ Hyd. నుంచి ప్రతి గురువారం బయలుదేరును & కాశీ, అయోధ్య, నైమిశారణ్యం, నేపాల్ యాత్రలు. Ph: 7032000178 - SKVM టూర్స్. NT-338999

LEASE / RENT

★ 5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-326650

BUSINESS OFFER

★ BANGARU WESTERN FINANCE LTD.: "Earn Good Revenue with a Risk-Free Gold Loan Franchise Opportunity! Start your Own Business with our trusted Gold-related Franchise and enjoy high returns with minimal risk. The potential for incredible profits. Contact us today to secure your future!". Contact No: 9566970924 / 8122744692. NT-329205

★ మెడికల్, జనరల్ Items Supply చేసుకోవడానికి interested గల ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ కావలెను. 8106734546. NT-329010

★ *JOSH 2025 DAYS* Opportunity for Multiple your investment, Earnings for all Men, Women, NRI's, Boys, Girls. Free Learn & Earn. Profit Deals @ Lands, Flats, Villas, Shops, All Currencies, Legal Gold Ornaments. SMS/Call: 8919835672. NT-327481

GOLD LOAN OFFER

★ BANGARU WESTERN FINANCE LTD.: బంగారంపై అతి తక్కువ వడ్డీ 50 పైసలకే రుణాలు ఇవ్వబడును. పాత బంగారమును మార్కెట్ ధరకి కొనుగోలు చేయబడును. 7,200/- వరకు ఇవ్వబడును. పార్ట్‌టైం వ్యాపార మరియు ఉద్యోగ అవకాశాలు కలవు. Contact No: 9894394569 /